క్లుప్తంగా

వైభవంగా లక్ష తులసీ దళ అర్చన



పామూరు: సత్యదేవుని తులసీదళ అర్చన నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

పామూరు: కార్తీకమాసం బహుళ ఏకాదశి పర్వదినం సందర్భంగా స్థానిక శ్రీరమాసమేత వీర వెంకట సత్యనారాయణస్వామి ఆలయంలో మంగళవారం శ్రీరమాసమేత వీర వెంకట సత్యనారాయణ స్వామివార్ల మూల విగ్రహ మూర్తులకు, ఉత్సవమూర్తులకు రుత్వికులు వేదమంత్రాల నడుమ లక్ష తులసీదళార్చన ఘనంగా నిర్వహించారు. సొల్లేటి శ్రీనివాసులు, మెంటా బాలరాఘవులు, అంబటి కొండారెడ్డి పాల్గొన్నారు.

మాలధారులకు భిక్ష



భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దాత పువ్వాడి రాంబాబు, సుజాత

పామూరు: మాలదారులకు దాతలు భిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయమని అయ్యప్ప దేవస్థాన కమిటీ చైర్మన్ గుత్తి వెంకట రాజ, మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత మంగళవారం స్థానిక అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప, శివ, గోవింద, ఆంజనేయ మాలధారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నపూర్ణాదేవి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమం జనవరి 15వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈసందర్భంగా దేవస్థాన కమిటీ గుత్తి రాజా స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో చెంచురామయ్య, జె.గోవిందయ్య, డాక్టర్ పువ్వాడి తేజశ్వి, ఓగూరి ఏడుకొండలు, మాలధారులు పాల్గొన్నారు.

పేదల కోసం పాటుపడిన వ్యక్తి శేషయ్య



శేషయ్యకు నివాళులర్పిస్తున్న ప్రగతి నర్సింగ్ హోం వైద్యుడు హరిబాబు

కొండపి: పేద ప్రజల కోసం పాటుపడిన వ్యక్తి కామ్రేడ్ శేషయ్య అని ప్రగతి నర్సింగ్ హోమ్ వైద్యుడు బీ హరిబాబు అన్నారు. కామ్రేడ్ ముప్పరాజు శేషయ్య 24వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పెరిదేపి గ్రామంలో ఉచితంగా నిర్వహించిన మెడికల్ క్యాంపులో ఆయన మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ శివాని హాస్పిటల్ వైద్యులు ప్రత్యూష, ఏసుదాసు, బ్రహ్మయ్య, చిన్న పేతురు, రాధా, పిచ్చయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.


ఆయుర్వేద ప్రయోజనాలపై అవగాహన

టంగుటూరు: ఆయుర్వేదం ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆయుర్వేద వైద్యులు ప్రియాంక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ, ఆయుష్ కమిషనరేట్ వారు ఆయుర్వేదం గురించి దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా మంగళవారం నుంచి వచ్చే నెల 25వ తేదీ వరకు దేశ్ కి ప్రకృతి పరిరక్షణ అభియాన్ ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆయుర్వేద ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

25 మద్యం బాటిళ్లు స్వాధీనం

సింగరాయకొండ: మండల కేంద్రంలోని నార్త్ బైపాస్‌రోడ్డులో మంగళవారం అక్రమంగా మద్యం తరలిస్తున్న తానికొండ విజయలక్ష్మి ని పట్టుకుని ఆమె వద్ద 25 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బీ మహేంద్ర తెలిపారు. ఈమె పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచినట్లు ఎస్సై వివరించారు.

సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

సీఎస్‌పురం (పామూరు): రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల గౌరవాధ్యక్షుడు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంవద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ మంజునాథరెడ్డికి అందజేశారు.

జామాయిల్ కర్రకు గిరాకీ

● టన్ను రూ. 8 నుంచి రూ. 10 వేలు

హనుమంతునిపాడు:

జామాయిల్ కర్రకు మంచి గిరాకి కావడంతో టన్ను కర్ర రూ. 10 వేల వరకు పలుకుతోంది. మండలంలో తువ్వ భూములున్న గ్రామ పంచాయతీలో విస్తారంగా జామాయిల్ తోటలు సాగున్నాయి. ఈ ఏడాది వర్షాలు కాస్త అనుకూలించడంతో జామాయిల్ క్రోన్స్ తోటలు విస్తారంగా నాటారు. మండలంలో అధికారులు లెక్కల ప్రకారం 15 వేల ఎకరాల్లో పైబడి జామాయిల్ తోటలు సాగున్నాయి. అడవి పందులు, కోతలు బెడదకు పంటలు సాగు మాని సామాజిక వనాలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం జామాయిల్ కర్రకు రైతు వద్ద బార్లు టన్ను రూ. 10 వేలు ధర పలుకుతోంది. సన్నకర్ర టన్ను రూ. 8 వేల వరకు ధర పల్కుతున్నట్లు రైతులు చెబుతున్నారు. కర్ర కోత కూలీ టన్నుకు రూ.700.. దూరాన్ని బట్టి టన్నుకు రూ. 700 నుంచి రూ. 100 లారీ బాడుగ ఉంటుంది. మిగిలింది రైతుకు ఉంటుంది.

ఈ ఏడాది కర్రకు మంచి ధర ఉండటంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. రోజూ వేములపాడు సెంటర్ నుంచి 15 నుంచి 20 లారీలు కర్ర ఎగుమతి అవుతోంది. కందుకూరు, బద్వేలు, శ్రీకాళహస్తీ పేపర్ మిల్లుకు, మదనపల్లి, రాయిచోటు ప్రాంతాల్లో టమోటో తోటలకు తరలిస్తున్నారు. ఇలా మండలం నుంచి భారీగా ఎగుమతి అవుతోంది.



వేములపాడు సెంటర్ నుంచి తరలుతున్న జామాయిల్ కర్ర లోడ్ లారీ

కట్నం తీసుకున్నా.. ఇచ్చినా నేరమే!



మాట్లాడుతున్న జడ్జి భరత్ చంద్ర

కనిగిరి రూరల్: కట్నం తీసుకున్న ఇచ్చినా నేరమేనని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి కె. భరత్ చంద్ర అన్నారు. మంగళవారం రాజ్యాంగం దినోత్సవం, వరకట్నం వ్యతిరేక దినోత్సవం, న్యాయ దినోత్సవం పురస్కరించుకొని కనిగిరి పట్టణం లోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఒక గొప్ప గ్రంథమని, రాజ్యాంగం ముఖ్య ఉద్దేశం సమానత్వమని, ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలన్నారు. రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించారు. బాలికా విద్యా, వరకట్నం నిషేధ చట్టం, న్యాయ సేవలపై అవగాహన కలిగించారు. కట్నం ఇవ్వబోమని బాలికలు ప్రతిజ్ఞ చేశారు. మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, కనిగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి. శ్రీరాం, న్యాయవాది పాశం పిచ్చయ్య, పారా లీగల్ వలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ ఎన్.వెంకటేశ్వర్లు కోర్టు సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, పారా లీగల్ వలంటీర్ నవ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



కనిగిరి: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, పార్టీ నేతలు



సింగరాయకొండ-అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి



పామూరు: అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, వైఎస్సార్ సీపీ, ప్రజాసంఘ, నాయకులు

● అంబేద్కర్‌కు నివాళి అర్పించిన దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు కనిగిరి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఒంగోలు బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పూలమాలలతో ఘన నివాళి అర్పించారు. దద్దాల మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అన్నారు. మహనీయుడు అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం తో నేడు బడుగు బలహీన వర్గాల ఉన్నతికి దోహదపడుతోందన్నారు. అలానే గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలనలో ప్రజలందరికీ సమన్యాయం అందిందని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని మండి పడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని.. ఇకనైనా కక్ష సాధింపు చర్యలు మానుకోక పోతే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ కస్తూర్ రెడ్డి, జెడ్పీటీసీ ఓకే రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, మాజీ సింగిల్ విండో చైర్మన్ సురసాని మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కనిగిరి వార్డ్ సభ్యులు దేవకి రాజీవ్, శ్రీరామ్ సతీష్, పీసీ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బొర్రారెడ్డి, మారెళ్ల సర్పంచ్ వెంకటరావు, ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, పులి వెంకటేశ్వర రెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ.. సీఎస్ పురం మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, హనుమంతులపాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, హాజీపురం కన్వీనర్ చిట్యాల నాగార్జునరెడ్డి, నారాయణ, గుడిపాటిపల్లి ఎంపీటీసీ పాపబత్తిని నాగేశ్వర రావు, సర్పంచి దమ్ము కేశవులు, వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎస్సీ నాయకులు తాతపూడి నాని, గంజి రవీంద్ర రెడ్డి,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండల్ రెడ్డి, ప్రకాశం, ప్రముఖ కాంట్రాక్టర్ తూము కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడు రసూల్, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతగుంట్ల కిషోర్, హెచ్‌ఎంపాడు నాయకులు గొబ్బిళ్ళ శీను, ప్రచార కమిటీ నాయకులు దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, సంగటి మహేందర్ రెడ్డి, మహిళా నాయకులు నాగమణి, షకీలా బేగం, సుస్మిత పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో భారత రాజ్యాంగ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలేసి నివాళులర్పించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు, వక్తృత్వం, చిత్రలేఖనం నిర్వహించారు. ఎంఈఓలు జి.పెద్దిరాజు, ఎస్. రమణయ్య, హెచ్‌ఎంలు బి.సుబ్బారావు, ఇన్‌చార్జి హెచ్‌ఎం నాగమణి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మద్దిపాడులో నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ

పామూరు: రాజ్యాంగం కల్పించిన హక్కులు సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ప్రజాసంఘాల నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం 75వ 'సంవిధాన్' (రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు) నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రాజ్యాంగ ముసాయిదాను డాక్టర్ అంబేద్కర్ పార్లమెంటుకు సమర్పించిన రోజు నవంబర్ 26వ తేదీ అన్నారు. కోఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్‌రసూల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్ సెంట్రింగ్ చాంద్‌బాషా, మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, బూత్ కమిటీ అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్ రెడ్డి, ఎస్టీ సెల్ శ్రీరాం శ్రీను, ఇర్రి వినోద్, తాతిరెడ్డి వెంకట నరసారెడ్డి, షేక్.కాలేషా, మద్ది రాజు యాదవ్ పలువురు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): భారత రాజ్యాంగ విలువులు, రాజ్యాంగ పీఠికలోని అంశాలు, రాజ్యాంగ నిర్మాతల కృషి వలన భారత దేశం అత్యున్న స్థానంలో ఉందని అరివేముల జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జి.సుప్రజ పేర్కొన్నారు. సీఎస్‌పురంతో పాటు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం 75వ 'సంవిధాన్' దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అరివేముల జెడ్పీహెచ్ఎస్‌లో ఇండ్ల ప్రసాద్ ఆధ్వర్యంలో సోషల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.

పీసీ పల్లి: మండల పరిధిలోని నేరేడు పల్లి జెడ్పీ హైస్కూలు లో హెచ్‌ఎం అంజనీ దేవి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగం గురించి అర్థమయ్యే రీతిలో చార్టుల ద్వారా ప్రదర్శించారు.

సింగరాయకొండ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా స్వేచ్చను కల్పిస్తే.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల గొంతుకలపై ఉక్కుపాదం మోపి అక్రమ కేసులు బనాయిస్తోందని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం దేశానికే తలమానికమని కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలపై దాడులు, కేసులు అధికమయ్యాయని, స్వేచ్ఛ అనేదే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులను వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అంబేద్కర్ వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవి కుమార్‌రెడ్డి, షేక్ పటేల్, యనమల మాధవి, రాపూరి ప్రభావతి, షేక్ సుల్తాన్, చిమట శ్రీను, ఆరేటి లక్ష్మీనారాయణ, పురిణి దేవారెడ్డి, సవళం కోటేశ్వరరావు, షేక్ కరీం, వార్డుమెంబరు కరిముల్లా, పఠాన్ రియాజ్, షేక్ మస్తాన్, షేక్ అబ్దుల్లా, బిళ్లా కోటేశ్వరరావు, చొప్పర వెంకన్న, షేక్ ఆబిద్, ఉజ్వల్, అల్లు వెంకటేశ్వర్లు, పి.కోటేశ్వరరావు, పులగర క్రిష్ణయ్య, షేక్ రఫీ, యరమాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బత్తిన మనోహర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ఇటీవల మండలంలోని పీరాపురం గ్రామంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది కుమ్మక్కై రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఆయా సంఘటనలను ప్లకార్డ్స్ రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో పార్టీ నేత పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మన దేశానికి దిక్సూచి లాంటిదని తహసీల్దార్ పుల్లారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీఓ సుజాత, డీటీ స్రవంతి, సిబ్బంది పాల్గొన్నారు.

కొండపి: రాజ్యాంగం దేశానికి ఆత్మ లాంటిదని ఎంపీడీవో రామాంజనేయులు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏవో రామకృష్ణ, ఏపీఓ మహాలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. కె.ఉప్పలపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్ శంకర్రావు ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానోపాధ్యాయుడు వి. సుసన్నకుమార్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఎంఈఓలు సురేఖ, రామారావు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

మద్దిపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీఓ జగదీష్ నివాళులర్పించారు. రాజ్యాంగ పీఠికను ప్రతి ఒక్కరూ పఠణం చేసి, ఆ గొప్పదనాన్ని ప్రజలకు తెలియపరచాలన్నారు. గార్లపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బిక్షాలు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. సోషల్ టీచర్ రమేష్ రాజ్యాంగ దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు.

టంగుటూరు: స్థానిక గ్రంథాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి లైబ్రేరియన్ గుమ్మడి వర్ధనరాజు నివాళులర్పించారు. ఎంఈఓ బాలాజీ, ఆయుర్వేద వైద్యులు ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. టంగుటూరు సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి దళిత, ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. తుల్లిబిల్లి ఆశోక్‌బాబు, కందిపాటి కృష్ణ బొడ్డు సతీష్, వెంకటేశ్వర్లు, శివ, ఆదినారాయణ, బొడ్డు కోటి, బాలకోటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో క్విజ్ పోటీలు



అరివేములలో నాయకుల వేషధారణలో విద్యార్థులు



మహమ్మదాపురంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



పీసీ పల్లి:- అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



జరుగుమల్లిలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ కన్వీనర్ మనోహర్



టంగుటూరు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దళిత సంఘాల నాయకులు



కొండపిలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో

వరిలో ఆకు ముడత నివారణ చేపట్టాలి

టంగుటూరు: ప్రస్తుతం వరి పంటలో ఆకు ముడత పురుగు నష్టం కలిగిస్తుందని, నివారణకు క్లోరోపైరిఫాస్, వేపనూనె కలిపి పిచికారి చేసుకుంటే పురుగు ఉధృత తగ్గుతుందని వ్యవసాయాధికారిణి స్వర్ణలత సూచించారు. మండలంలోని టంగుటూరు, ఆలకూరపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది శృతి, ఎలీషా, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మద్దిపూడి: పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారిని సంధ్య అన్నారు. మండలంలోని శివరాంపేట, కాకర్ల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీను, గ్రామ వ్యవసాయ సహాయకులు బ్రహ్మం,సర్పంచ్, ఉప సర్పంచ్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు

హనుమంతునిపాడు: విత్తన శుద్ధితోనే తెగుళ్ల నివారణ సాధ్యమని ఏఓ కె.రమణ అన్నారు. మంగళవారం కూటాగుండ్ల, సీతారాంపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి, పండ్ల తోటల సాగు, అలసంద, మినుము, నిమ్మ తోటలు పరిశీలించారు. తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై సలహాలు.. సూచలిచ్చారు. విత్తం విత్తేముందు విత్తన శుద్ధి చేయాలన్నారు. హార్టికల్చర్ హెచ్‌ఎం ఎం. అంజలీబాయి జామ, దానిమ్మ, నిమ్మ తోటల తెగుళ్లపై అవగాహన కల్పించారు. పశు వైద్యులు రాజశేఖర్‌రెడ్డి, ఈఏఓ గోపిక్రిష్ణ, వీఏఏలు నవ్య, అక్రమ్ పాల్గొన్నారు.

సాగులో మెళకువలు పాటించండి

పామూరు: పంటల సాగులో రైతులు మెళకువలు పాటించాలని కనిగిరి ఏడీఓ ఐవీ రమణ అన్నారు. మండలంలోని రేణిమడుగు, కంబాలదిన్నె గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పంటల సాగు ఎంపిక, ఆధునిక పద్ధతులు, బీమాపై వివరించారు. ఏఓ కంచం రాధ, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

సందడిగా కార్తీక వన మహోత్సవం



వనమహోత్సవ వేడుకల్లో విద్యార్థులు, ఫారెస్ట్ అధికారులు, అధ్యాపకులు

కనిగిరి రూరల్: మండలంలోని శ్రీరంగాపురం వద్ద గల నగర వనంలో ఏఎల్‌ఎస్‌ఎం వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కార్తీకమాస వనంభవతి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. విద్యార్థినులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉసిరి చెట్టుకు విశిష్ట పూజలు చేశారు. అనంతరం వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఆట పోటీలు నిర్వహించారు. నగరవనం ప్రాంగణంలో మొక్కలు నాటారు. విజేతలకు ఫారెస్ట్ రేంజర్ టి. ఉమామహేశ్వర్ రెడ్డి బహుమతులు అందజేశారు. తదనంతరం కరస్పాండెంట్ రామనబోయిన విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రేంజర్ ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక వన మహోత్సవాలతో విద్యార్థుల్లో మంచి ఐక్యత, స్నేహ బాంధవ్యాలు పెంపొందిస్తాయన్నారు. కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ ఎన్. వెంకటేశ్వర్లు. ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



పెద్దగొల్లపల్లిలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై మాధవరావు

సింగరాయకొండ: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సింగరాయకొండ ఎస్ఐ మహేంద్ర అన్నారు. పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు స్పందించకూడదన్నారు. సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. విద్యార్థులు రాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యసనాలతో అనర్థాలు

పీసీపల్లి: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై జి. కోటయ్య అన్నారు. మండలంలోని పెదఇర్లపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు.

సైబర్ నేరాలపై జాగ్రత్త

హనుమంతునిపాడు: విద్యార్థినిలు సైబర్ నేరాలు, మహిళలపై, బాలికలపై జరుగుతున్న లైంగికదాడులు, హత్యలపై బాలికలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై మాధవారావు అన్నారు. మంగళవారం పెద్దగొల్లపల్లి జిల్లా పరిషత్‌లో బాలికలు సైబర్ నేరాలు, లైంగిక దాడులు, నేరాలపై, రోడ్డు ప్రమాదాలు, మత్తు ప్రదార్థాలపై, మహిళల పట్ల జరుగుతున్న నేరాలు, మోసాలపై బాలికలు అవగాహన కల్పించారు. ఎంఈఓ జి.పెద్దిరాజు, హెచ్‌ఎం పద్మాతి, ఉపాధ్యాయుల వెంకటేశ్వర్లు, ఎలిక శ్రీనివాసులు, కోటేశ్వరరావు తదితులున్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

కొండపి: విధుల్లో పోలీసులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని సీఐ సోమశేఖర్ అన్నారు. కొండపిలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో సర్కిల్ పరిధిలోని సిబ్బందితో మంగళవారం రోల్ కాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క పోలీసుకు బాధ్యత ఇచ్చామని, ఆ గ్రామాల్లో ఎటువంటి సంఘటన జరిగినా వారు బాధ్యత తీసుకోవాలని అన్నారు. బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సర్కిల్ పరిధిలోని స్పెషల్ టీం పోలీస్ సిబ్బంది కదలికలను గమనిస్తారని అన్నారు. ప్రతిరోజు పోలీస్ సిబ్బంది పనితీరును పరిశీలిస్తానని, నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కార్యక్రమంలో కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్, పొన్నలూరు ఎస్సై అనూక్, మద్దిపూడి ఎస్సై రమేష్ బాబు, సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు రూ.16.75 కోట్లు



సీఎస్‌పురంలో మాట్లాడుతున్న ఏఎస్ పీడీ రవీంద్రనాథ్‌రెడ్డి

సీఎస్‌పురం(పామూరు): రాష్ట్రంలోని దివ్యాంగ విద్యార్థుల అలవెన్సుల కోసం రూ.16.75 కోట్ల నిధులు విడుదలచేసినట్లు సమగ్రశిక్ష రాష్ట్ర అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రవీంద్ర నాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక కేజీబీవీ, భవిత కేంద్రాలను మంగళవారం స్థానిక ఎంఈఓ రాజాల కొండారెడ్డితో కలిసి తనిఖీచేశారు. 26 జిల్లాల్లోని దివ్యాంగ విద్యార్థుల రవాణా భత్యంగా రూ.4.72 కోట్లు, ఎస్కార్ట్ అలవెన్స్‌గా రూ.3.91 కోట్లు, స్టైఫండ్‌గా రూ.6.11 కోట్లు, ఇంటిదగ్గర విద్యకోసం రూ.2 కోట్లు విడుదల చేశామన్నారు. విద్యార్థులతో మాట్లాడి, భోజనం, హాస్టల్ సదుపాయాలను పరిశీలించారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులకు జేఈఈ, నీట్, ఎంసెట్ ఇతర పలు పోటీ పరీక్షల గురించి, కెరీర్ గైడెన్స్ గురించి, ఒకేషనల్ విద్య ప్రాధాన్యతను వివరించారు. అనంతరం పామూరులోని భవిత కేంద్రాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ

కనిగిరి రూరల్: స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను రాష్ట్ర అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ కె. రవీంద్రనాథ్ రెడ్డి, సమగ్ర బాలిక సంరక్షణ అభివృద్ధి అధికారి మాధవీలత మంగళవారం తనిఖీ చేశారు. నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలకు తీసుకుంటున్న చర్యలను గురించి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎంఈఓలు రాజాల కొండారెడ్డి, పీవీ నారాయణరెడ్డి, ఇన్‌చార్జ్ అధికారి జి. లీలావతి పాల్గొన్నారు.

ఎంఈఓల వినతి..

సమగ్ర శిక్ష రాష్ట్ర అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రవీంద్ర నాథ్ రెడ్డికి ఎంఈఓలు, హెచ్‌ఎంలు మంగళవారం స్థానిక ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓలు ప్రయాణ భత్యం పెంచాలని కోరారు. ఎంఈఓల సంఘ జిల్లా అధ్యక్షుడు దేవి రెడ్డి రామిరెడ్డి, ఎంఈఓలు రాజాల కొండారెడ్డి, ఆర్. శ్రీనివాసులు, డీవీ సుబ్బారావు, నారాయణ రెడ్డి సుబ్రహ్మణ్యం, నరసింహారావు, రమాదేవి, సుబ్బారావు పాల్గొన్నారు.